# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



## 6-యేసు బాప్తిస్మము తీసికొనెను

(Jesus is Baptized)

సమర్పించినవారు

బెబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

(Jesus is Baptized)



# *6-యేసు బాప్తిస్మము తీసికొనెను* (Jesus is Baptized)

*మత్తయి 3:13-17*

ఆయన పేరు బాప్తిస్మమిచ్చు యోహాను. (బాప్తిస్మమనగా నీటిని ఉపయోగించుట). పాప క్షమాపణ నిమిత్తము యోహాను ప్రజలకు బాప్తిస్మము ఇచ్చుచుండెను. దీనికి యోహాను నీటిని ఉపయోగించుచు ఆనీటికి దేవుని వాక్యమును జతచేయుచుండెను.

ఒకదినమున యేసు యోహాను దగ్గరకు వచ్చి తనకు బాప్తిస్మము ఇమ్మని అడిగెను. మొదటిగా దీనికి యోహాను ఒప్పుకొనలేదు. అప్పుడు యేసు యోహానుతో తాను సమస్త ప్రజలను వారి పాపములనుండి విమోచించుటకు వచ్చితినని ఈ బాప్తిస్మము తన పనిలో ఒక భాగమని చెప్పెను. అందువలన యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చెను. యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చినప్పుడు ఒక అద్భుత విషయము అక్కడ జరిగెను. అకాశము తెరువబడుటయు ఒక పావురము దిగివచ్చి యేసు మీద వ్రాలుట జరిగెను. అంతట ఆకాశమునుండి ఒక శబ్దము ఈ విధంగా వినిపించెను. "ఇదిగో, ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నాను."

ప్రార్థన

ఓయేసు, మమ్ములను రక్షించినందులకు మరియు మమ్ములను రక్షించుటకు నీవు చేసిన సకలమైన కార్యముల కొరకు నీకు వందనాలు చెల్లిస్తున్నాము. యేసునామములో ప్రార్థించుచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మార్కు 16:16 "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును నమ్మనివానికి శిక్ష విధింపబడును."

అ.కార్యములు 22:16 "లేచి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసికొనుము."

# పావురము



యేసు బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మ పావురమువలె ఆయనపైన వ్రాలి నిలిచెను. ఈ పావురము తన జాతిలోని గువ్వవలె అందమైనది మరియు లోకములో ప్రతిచోట కనిపించును.

# మత్తయి 28:18-20

18అప్పుడు యేసు వాళ్ళ దగ్గరకు వచ్చి, “పరలో
కంలో, భూమ్మీదా ఉన్న అధికారమంతా దేవుడు నాకి
చ్చాడు. 19అందువల్ల అన్ని దేశాలకు వెళ్ళి, వాళ్ళను
శిష్యులుగా చెయ్యండి. తండ్రి పేరిట, కుమారుని
పేరిట, పవిత్రాత్మ పేరిట వాళ్ళకు బాప్తిస్మము
యివ్వండి. 20నేను మీకాజ్ఞాపించినవన్నీ వాళ్ళను ఆచ
రించమని బోధించండి. నేను అన్ని వేళలా ఈ
యుగాంతం దాకా మీ వెంట ఉంటాను” అని అన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu